



నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com


అన్నమయ్య

శనివారం | 24 మే 2025

పేజీలు 8

## అన్నమయ్య జిల్లాలో ఆరు మండలాలు విలీనం

అన్నమయ్య జిల్లా బ్యూరో,మేజర్ న్యూస్: రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలను అనుసరించి జిల్లాల విభజన,పునర్నిర్మాణంలో భాగంగా చిత్తూరు జిల్లా నుండి అన్నమయ్య జిల్లాకు ఆరు మండలాల బదిలీపై అన్నమయ్య జిల్లా కలెక్టర్ మరియు జిల్లా మెజిస్ట్రేట్ వారిచే జారీ చేయబడిన అధికారిక గెజిట్ జారీ చేయడమైనది.



అన్నమయ్య జిల్లా రాజపత్రము

అన్నమయ్య జిల్లా గెజిట్

అధికారం వలన ప్రచురించబడినది

భాగం I అసాధారణం

సంఖ్య. 10/2025 రాయచోటి , గురువారం , మే 22, 2025.

అన్నమయ్య జిల్లా కలెక్టర్ మరియు జిల్లా మెజిస్ట్రేట్ వారిచే ప్రకటన.

[illegible]

అన్నమయ్య జిల్లా గెజిట్ అసాధారణం


భాగం I

షెడ్యూల్-I

| క్ర. సం | మండలం పేరు | ప్రస్తుత రెవెన్యూ డివిజన్ / జిల్లా పేరు | రెవెన్యూ డివిజన్ / జిల్లాలో చేర్చడానికి ప్రతిపాదించబడింది |
|---|---|---|---|
| 1 | పుంగనూరు | పలమనేరు / చిత్తూరు | మదనపల్లె / అన్నమయ్య |
| 2 | చౌడేపల్లి | | |
| 3 | సోమల | | |
| 4 | సదుం | | |
| 5 | రొంపిచెర్ల | చిత్తూరు / చిత్తూరు | |
| 6 | పులిచెర్ల | | |

శ్రీధర్ చామకూరి,
కలెక్టర్ & జిల్లా మెజిస్ట్రేట్,
అన్నమయ్య.





# అప్పటి రోజులే బాగుండేవి!

- ఒక తరం వెతలు మరో తరానికి పాఠాలు
- "మా రోజుల్లో జీవితం ఎంతో బాగుండేది."
- ఇది ప్రతి ఇంట్లో పెద్దలు పలికే మాట.
- ఎందుకంటే మనకు అది అప్పటి వారి ఆత్మాభిమానంగా అనిపించేది.
- కానీ కాలంతో పాటే పరిస్థితులు మారినప్పుడు అదే మాట మన హృదయాల్లో మోగుతోంది. నిజంగా పాత రోజులే బాగుండేవి!

### - ఆత్మీయతకు మరో పేరు పాత జీవనశైలి

**వీరబల్లి, మేజర్ న్యూస్:** రోజుల్లో జీవితం చాలా కాడి స్వాదయాన్ని కాకిలా ఉండేది. ఉదయం నిర్యహమే కోసల బొమ్మ పరుగింటి వారితో ముప్పట్లు, పిల్లలు చెట్ల కింద అరుకోవడం ఇవన్నీ ఒక ప్రకృతితో ముడి పడిషన్న జీవన్ అత్మీయతతో అనుబంచాలకు మాపిండి ఒక పిలుడుతునే అందం, అభిమానం మనసు మమం ప్రతి రోజూ కనిపించేవి. ఈ విధానం లో స్వార్థం కన్నా ఎక్కువ, శాంక్షేసం కన్నా కలిపికట్టి ముఖ్యమైంది. టెక్నాలజీ దగ్గరయింది. మనుషులు మారమయ్యాను మాకర్షితం మంచి నాట్యాన్స్ గ్రూపుల్లో కోడక మిగిలింది. అత్మీయతను 'అవికాక్ట్నో పెద్దకాక, ప్రేమను ఫైటక'గా మారశాల కోసం జీప్పుడం నేర్చుకున్నాం కాని మనిషి కోసం తప్పరు పెట్టడం మాత్రం మం సాంకేతికత అనేది ఒక శివ సభైం కార మనసి విలవలను దాని కోసం తాకట్టు పెట్టకండి. అప్పునప్పుడు కూడా శాశయ్యుల

మిగతా 2లో







# వైద్యో నారాయణ హరి

-మిట్టమీద పల్లెలో ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించిన చమర్తి

-రమాదేవి హాస్పిటల్ వైద్యులకు అభినందనలు

-ప్రజలకు ఉచిత సేవలు అందిస్తున్నందుకు హాస్పిటల్ యాజమాన్యానికి కృతజ్ఞతలు

-రాజంపేట పార్లమెంటు టిడిపి అధ్యక్షులు చమర్తి జగన్ మోహన్ రాజు

2 లో

## జిల్లాలో గిరిజనులకు దర్తి ఆభ జన జాతీయ గ్రామ ఉత్కర్ష అభియాన్ - 2025 పక్కాగా అమలవ్వాలి

-కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న సంక్షేమ పథకాలన్నీ గిరిజనులకు అందజేయాలి

-జూన్ 15 నుంచి 30 వరకు జిల్లాలో విస్తృత అవగాహన కార్యక్రమంలో నిర్వహించాలి -జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి



2 లో

## జిల్లాలో గిరిజనులకు దర్తి ఆభ జన జాతీయ గ్రామ ఉత్కర్ష అభయాన్ - 2025 పక్కాగా అమలవ్వాలి

**రాయచోటి,మేజర్ న్యూస్:**

జిల్లాలో గిరిజనులకు దార్తి ఆభ జన జాతీయ గ్రామ ఉత్కర్ష అభయాన్ – 2025 పథకం పక్కాగా అమలయ్యేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం రాయచోటి కలెక్టరేట్ నందలి మినీ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి దార్తి ఆభ జన జాతీయ గ్రామ ఉత్కర్ష అభయాన్ – 2025 పథకం అమలు పై మండల అధికారులతో కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహాయంతో నిర్వహించబడే ఈ కార్యక్రమం పై గిరిజనులకు విస్తృత అవగాహన కల్పించాలన్నారు. ఇందుకు ప్రభుత్వ ఆదేశం మేరకు జూన్ 15 నుంచి 30వ తేదీ వరకు జిల్లాలో విస్తృత ప్రచార అవగాహన సదస్సులు నిర్వహించాలన్నారు. అదే సందర్భంలో జిల్లాలోని గిరిజనులకు ఆధార్ కార్డులు, ఆయుష్మాన్ భారత్ కార్డులు, కుల ధ్రువీకరణ పత్రాలు, పీఎం కిసాన్ మరియు జన్ ధన్ అకౌంట్లను తప్పనిసరిగా ఇప్పించాలని గిరిజన సంక్షేమ శాఖ అధికారులను ఎంపీడీవోలను, ఎమ్మార్వో తదితరులను ఆదేశించారు. ఈ కార్యక్రమాలపై ఎప్పటికప్పుడు సమీక్ష నిర్వహించుకొని సంక్షేమ పథకాలు అభివృద్ధి కార్యక్రమాలు పక్కాగా అమలయ్యేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. గిరిజనుల లబ్ధిదారులకు అవసరమైన సహాయ సహకారాలు అందించి వారి అభివృద్ధికి కృషి చేయాలన్నారు. ఈ సమావేశంలో జేసీ ఆదర్శ్ రాజేంద్రన్, గిరిజన సంక్షేమ శాఖ అధికారి తేజస్విని, వివిధ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## 28న జరిగే మెగా యోగ సాధన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి : కలెక్టర్ శ్రీధర్ చామకూరి



**రాయచోటి ప్రతినిధి, మేజర్ న్యూస్ :** ఈనెల 28న జిల్లాలో 5వేల మందితో నిర్వహించే మెగా యోగ సాధన కార్యక్రమాన్ని సమన్వయంగా విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి అధికారులను ఆదేశించారు. శుక్రవారం రాయచోటి కలెక్టరేట్ నుండి ఐసిడిఎస్ సిడిపివోలు, సూపర్వైజర్లు, అంగన్వాడీ టీచర్లు వర్కర్లు హెల్పర్లు, పీహెచ్సి వైద్యాధికారులు, ఆశాలు, ఏఎన్ఎంలు, మండల స్పెషల్ అధికారులతో యోగాంధ్ర 2025 మాస ఉత్సవాల కార్యక్రమం అమలుపై కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి తీసుకోవాల్సిన చర్యలపై దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జూన్ 21న అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకొని రాష్ట్ర ప్రభుత్వం రెండు కోట్ల మందితో యోగా కార్యక్రమం నిర్వహించేందుకు కృషి చేస్తోంది. ఈ కార్యక్రమం పై అవగాహన కల్పించేందుకు జిల్లాలో కూడా ఈనెల 21 నుంచి జూన్ 21 వరకు నెల రోజులపాటు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. ఇందులో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు 28న ఒకే వేదికపై 5 వేల మందితో యోగ సాధన చేయడం జరుగుతుందన్నారు. యోగా ద్వారా ఆరోగ్యాన్ని మానసిక ప్రశాంతతను పొందవచ్చునని పేర్కొన్నారు. మండలంలో ఎంపిక చేసిన ఇద్దరు మాస్టర్ ట్రైనర్లు ఈనెల 24 నుంచి 27 లోగా యోగా పై మూడు రోజులపాటు శిక్షణ ఇస్తారని తెలిపారు. ఈ శిక్షణలో అంగన్వాడి టీచర్లు వర్కర్లు హెల్పర్లు ఏఎన్ఎంలు మెడికల్ అధికారులు ఆశాలు తప్పనిసరిగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. ఎంపీడీవోలు, సిడిపిఓలు, సూపర్వైజర్లు, మెడికల్ అధికారులు, స్పెషల్ అధికారుల ఆధ్వర్యంలో ప్రతి ఒక్కరూ శిక్షణ పొందాలని చెప్పారు. యోగాలో పాల్గొనే ప్రతి ఒక్కరితో తప్పనిసరిగా రిజిస్ట్రేషన్లు చేయించాలన్నారు. జూన్ 21న అంతర్జాతీయ యోగా డే రోజున జిల్లా నుంచి పది లక్షల మంది ఈ కార్యక్రమంలో పాల్గొనడం లక్ష్యంగా కృషి చేస్తున్నట్లు కలెక్టర్ పేర్కొన్నారు. సమావేశంలో జాయింట్ కలెక్టర్ ఆదర్శ్ రాజేంద్రన్ మాట్లాడుతూ యోగాకు సంబంధించి క్యూఆర్ కోడ్ మరియు లింక్ ద్వారా జిల్లాలో ఎక్కువ మంది రిజిస్టర్ అయ్యేలా అధికారులు కృషి చేయాలన్నారు. వ్యక్తిగతంగా కూడా రిజిస్టర్ కావచ్చునని ఈ అంశాన్ని ప్రజల్లోకి విస్తృతంగా అవగాహన కల్పించాలన్నారు. ఎంపీడీవోలు సిడిపివోలు మెడికల్ అధికారులు మండల స్పెషల్ అధికారులు రిజిస్ట్రేషన్ సంఖ్య పెరిగేందుకు కృషి చేయాలని సూచించారు. అలాగే సచివాలయ సిబ్బంది వారికి పేర్కొన్న సర్వేను ప్రతి ఇంటి ఇంటికి వెళ్లి డేటాను అప్లోడ్ చేయాలని పేర్కొన్నారు. ఈ సమావేశంలో డిఆర్డిఏ, ఐసిడిఎస్, వైద్యారోగ్య శాఖ జిల్లా మండల అధికారులు, మండల ప్రత్యేక అధికారులు, ఐసిడిఎస్, వైద్యశాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## హౌసింగ్ పక్కా గృహాలు త్వరగా పూర్తి చేయండి

**సిద్ధవటం మేజర్ న్యూస్:** మండలంలోని జ్యోతి, ఎస్ రాజంపేట, వంతాటి పల్లె, మూలపల్లి గ్రామాలలో గత వైసిపి ప్రభుత్వం లో మంజూరైన హౌసింగ్ పక్కా గృహాల కాలనీలను హౌసింగ్ శాఖ డీఈ గోపాలకృష్ణ పరిశీలించి లబ్ధిదారులకు సూచనలు సలహాలు అందించారు ఈ సందర్భంగా డిఈ గోపాలకృష్ణ మాట్లాడుతూ హౌసింగ్ శాఖలో మంజూరైన పక్కా గృహాల నిర్మాణ పనులు జూన్ 10 లోపల పనులు పూర్తి చేయాలని ఎస్సీ ఎస్టీ గృహ నిర్మాణవాసులకు అదనంగా ఒక్కొక్కరికి 50వేల రూపాయలు నిర్మాణ పనుల నిమిత్తం మంజూరు అవుతున్నాయని రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు జూన్ నెలలో పక్కా గృహాలు



ప్రారంభోత్సవం చేస్తున్న సందర్భంలో నిర్మాణ పను లు త్వరగా పూర్తి చేయాలని ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో హౌసింగ్ ఏఈ చెన్నయ్య వర్క్ ఇన్స్పెక్టర్ సునీత పాల్గొన్నారు.



## వైద్యో నారాయణ హరి



**రాజంపేట, మేజర్ న్యూస్:** శుక్రవారం రాజంపేట మండలం మిట్టమీద పల్లిలో పత్తిపాటి రవి నాయుడు ఆధ్వర్యంలో రమాదేవి హాస్పిటల్ తిరుపతి వారిచే ఏర్పాటు చేసిన ఉచిత వైద్యశిబిరాన్ని ఆయన ప్రారంభించారు. ముందుగా వైద్య శిబిరంలో వైద్యులను పరిచయం చేసుకొని వారికి రాజంపేట పార్లమెంటు అధ్యక్షులు చమర్తి జగన్మోహన్ రాజు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం వైద్యం అనేది ఎంతో ఖర్చుతో కూడుకున్న పని అని, ఇలాంటి సమయంలో గ్రామాలలో ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసి ప్రజలకు సేవలు అందించడం నిజంగా అభినందనీయమని, అలాంటి సేవలు అందిస్తున్న రమాదేవి హాస్పిటల్ యాజమాన్యానికి, సిబ్బందికి ధన్యవాదాలు తెలియజేస్తున్నానని, ప్రతి ఒక్కరూ ఇటువంటి ఉచిత వైద్య శిబిరాలను వినియోగించుకొని తమ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని ఆయన తెలియజేశారు.

## అప్పటి రోజులే బాగుండేవి!

**(మొదటి పేజీ తరువాయి)**అద్యుమ్ము ముఖం భరితం కష్టమయ్యింది అప్పటి తరానికి పెద్దలు ఉన్నారో లేదో కొన్నేళ్ల క్రితం దాన్ని విన్నప్పుడు చిరాకు పుట్టేది. తిరియనుల తలా తనే వేరు అయిపోయింది వృక్షాశ్రమాల్లో చెయ్యే శాతలు, ఇంట్లో ఒక మూల విశ్శబ్దంగా ఉన్న బొమ్మలు ఇరుగు పొరుగు వారు తుటుంబ సభ్యులుగా ఉండేవారు శానీ నప్పుడు వుంటున్నారు. ఇక పెద్దలు చెప్పి జీవిత పాశాలు నీటిలో–విలువలు విడకూతును "తన్ని" అయ్యాయి. జామ్మ ఇట్యాల్లో మారిపోయాయి అనే మాట ఇప్పుడు మిగిలింది. మతికి ఉన్నా అండం లేదు. ఇది అభివృద్ధి దశనమువు

**పరిమళం కహల్లో మాత్రమే**

మళ్ళీ తాసరెడ్డి మట్టికుండిలో చల్లటి ఆవన్నీ అప్పుకు కేవలం స్టేటల్లో ఫొటోల్లా మిగిలిపో యి పిల్లలు ప్రతి ఆడటం లేదు మొబైన్లో రెడుతున్నారు. మద్ద చెట్టుతో చెలిమిలేదు. పాట్లు బాఫ్లోరి వంటి వాటితోనే వాటం చేస్తున్నారు. ఒకప్పుడు మనిషి ప్రశృతిగా దగ్గరగా వుండేవాడు అప్పుడు అతని ప్రకృతిని పెళ్ళీ మాత్రమే చూస్తున్నారు. పచ్చి జీ తాపాల్లో మాత్రమే పరిమితమైందిగా మారింది ఇది. విరక్తుడిన విలువలు, గౌరవం, బామ్మతం పాఠాలు పుస్తకాల్లో మాత్రమే మిగిలాయి. జీవితంలో అవి కలిసం పదం అరుదు. ఒకరివాళము అర్థం చేసుకోవడం నీవు కోవడం కన్నా, ర్ధు అసూయలలో పాణి తత్వం వైనను అమ్మాయి అనా బాల్యాన్ని డబ్బుతో కలుస్తున్నారు

**అప్పుడు ముతో తృప్తి ఇప్పుడు ఎక్కువ తృప్తి**

ఒకప్పుడు చిన్నది ఉన్నది అక్క కృష్ణ నడిలో వున్నారు అప్పుడు అస్తి తక్కువగా ఉన్నా కలిసి మెడిసి అందరూ అనందంగా ఉండేవారు అప్పుకు ఎంత ఎక్కువ ఉన్నా మనుసుల మధ్య మారాలు పెరిగాయి అత్యాశకి కోల్పోయి స్థితికి ఒక గుణం. స్వేపాల పై అనూల అందాలపై అనెనమతం పెరిగాయి. కాలంతో పాటు అందరి కవితాల్లో మార్పులు కావాలి, అభివృద్ధి అగాని కానీ ఆ మార్పులన్ని సాంకేతిక మహాయకుడిగా ఉండా సంస్కార, అమబంధాలు అనే సమాణ భవిష్యత్తుకు ఫ్రూప్ కద అర్థం కావడం ఒకరివెళక అర్థం దేనికోవడం అనే జీవితం ఈ పాత తరం కవలు వారి పాఠాలు నేర్చుకోవాలీ పాన్ స్క్రీన్ కన్నా పక్కది కూ కృపయు ముఖంలో నవ్వు చూడాలి ఎరీన్ సమా బారం కన్నా మైన గాలు తెలుసుకోవాలి. బంహాలు పునర్ని ది అమబంల తిరిగి తేవా సమాజం అభివృద్ధి మ కానీ అభివృద్ధికి మూలం గండాలే కావాలి. ఆటో ఇంకుర్ నెట్ లో కాండా అత్మీయుల మధ్య

**పిల్లల మఫోనీ కాదు**

అప్పుకి మిలిడి పెరిటి జీవికి అర్థం ఉంటుంది. అప్పన్ పాత తరం విలువలు కొత్త తరం జీవితానికి మార్గం చూస్థాయి అప్పుడ పాళ రోజులు దయాల్లో తిరగ పుట్టుకొస్తాయి.

## సాధువారిపల్లి పర్యటనలో బత్యాల దృష్టికి పలు సమస్యలు

### -సమస్యలపై వెంటనే స్పందించి వాటిని పరిష్కరించిన మాజీ ఎమ్మెల్సీ బత్యాల

### -సమస్యలను పరిష్కరించినందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేసిన గ్రామస్తులు

**పుల్లంపేట, మేజర్ న్యూస్:** మాజీ ఎమ్మెల్సీ, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బత్యాల చంగల్ రాయుడు నిన్నటి రోజున రైల్వేకోడూరు నియోజకవర్గం పుల్లంపేట మండలం సాదువారిపల్లి గ్రామంలో కావుటూరి సుబ్బరాయుడు గారి దశదిన కర్మకు విచ్చేయగా., ఈ సందర్భంగా గ్రామస్తులు స్మశానానికి పోవడానికి రోడ్డు మార్గం చాలా దారుణంగా ఉందని చాలా సంవత్సరాల నుండి ఎంతోమంది నాయకులు మా గ్రామానికి విచ్చేసినప్పుడు వారి దృష్టికి కూడా ఈ సమస్యను తీసుకువెళ్లామని అయినా ఎవరు పట్టించుకోవడంలేదని దయచేసి మా గ్రామ స్మశానానికి రోడ్డు మార్గం ఏర్పాటు చేయాలని కోరగా దానికి బత్యాల వెంటనే స్పందించి రేపే జెసిబి, ట్రాక్టర్లు పంపిస్తానని మీరే దగ్గరుండి పని చేయించుకోవాలని గ్రామస్తులకు సూచించారు. ఆయన ఇచ్చిన మాట ప్రకారం శుక్రవారం నాడు జెసిబి, ట్రాక్టర్లు పంపించి రోడ్డు మార్గాన్ని పూర్తి చేశారు. అలాగే సాదువారిపల్లి హరిజనవాడలో ప్రజలు బోరు చెడిపోయి మూడు రోజుల నుండి చాలా ఇబ్బంది పడుతున్నావు. మా సమస్యను ఎవ్వరు పట్టించుకోవడంలేదని తెలియజేయగా దానిపై కూడా వెంటనే స్పందించి వారు ఎదుర్కొంటున్న నీటి సమస్యను పై సంబంధిత అధికారుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ మా సమస్యలు బత్యాల గారికి తెలియజేసిన వెంటనే ఆయన ఆ సమస్యలపై స్పందించి వాటిని పరిష్కరించినందుకు గ్రామస్తులందరూ ఆయనకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.





## వలసపల్లి బిలాల్ మసీదులో ప్రత్యేక ప్రార్థనలు

**-హాజరైన వైకాపా సమన్వయకర్త నిస్సార్ అహమ్మద్**

**మదనపల్లె రూరల్,మేజర్ న్యూస్ :** శుక్రవారం పవిత్రతకు,ముస్లింల మత ప్రార్థనలకు ఎంతో ప్రాముఖ్యత ఇచ్చి పండుగ రోజు ఏవిధంగా ప్రార్థనలకు హాజరవుతారో అదేవిధంగా చేయడం ప్రతి ముస్లిం విధానమని మదనపల్లె వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త నిస్సార్ అహమ్మద్ పేర్కొన్నారు.స్థానిక ముస్లింల ఆహ్వానం మేరకు వలసపల్లి బిలాల్ మసీదులో నిస్సార్ అహమ్మద్ పవిత్ర శుక్రవారం బిలాల్ మసీదులో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.ఈ సందర్భంగా మసీదులో ప్రార్థనలు చేయడానికి విచ్చేసిన వారందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు.ముస్లింలతో కలిసి ప్రార్థనలు చేశారు.అనంతరం స్థానిక వైసిపి నాయకులతో సమావేశమై యోగక్షేమాలను తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో నిస్సార్ అహమ్మద్ తోపాటు స్థానిక సర్పంచ్ గువ్వల నాగరాజ రెడ్డి,సురేంద్ర రెడ్డి,రమణా రెడ్డి,రహమతుల్లా,జహీర్, షానవాజ్, నవాజ్, ఫయాజ్, యూనస్,హబీబ్,నసీర్,సాదిక్,అబ్దుల్లా,జబీవుల్లా,ఖిజ్రీ తదితరులు పాల్గొన్నారు.

## భక్తుల విశ్రాంతి వసతిగృహం ఏర్పాటు చేయాలి



**రైల్వేకోడూరు మేజర్ న్యూస్:** రైల్వేకోడూరు మండల హిందూ సోదరులు విన్నవించుకోవడం ఏమనగా అన్నమయ్య జిల్లా, రైల్వే కోడూరు మండలం, కుక్కలదొడ్డి నుండి వెంకటేశ్వరస్వామి మొదటి గడప కడప అయిన అన్నమయ్య నడయాడిన మార్గాన కలియుగదైవం శ్రీ వేంకటేశ్వరస్వామి వారిని దర్శించుకోవడానికి దేశంలోని వివిధ ప్రాంతాల నుండి ఈ కుక్కలదొడ్డి అన్నమయ్య మార్గంలో వేలసంఖ్యలో స్వామివారి భక్తులు ప్రతి సంవత్సరం పాదయాత్రకు వెళుతుంటారు. భక్తులు, మహిళలు, వృద్ధులు, చిన్నపిల్లలు యాత్ర సమయంలో సాయంత్రం సమయానికి కుక్కలదొడ్డికి చేరుకుంటారు. స్వామివారి భక్తుల విశ్రాంతి మరియు కనీస వసతుల కొరకై వసతిగృహం తప్పనిసరి. కావున ఖాళీగా వున్న ప్రభుత్వ స్థలాన్ని కేటాయించగలరని కోరుతున్నాము.తమరు దయచేసి 50 సెంట్ల స్థలాన్ని స్వామివారి భక్తుల కొరకు త్వరితగతిన మంజూరుచేసి హిందూబంధువులకు, భక్తులకు సహకరిస్తారని ఆశిస్తున్నాము.

## చౌక దుకాణాలను మార్పు చేయండి

**- సిపిఐ నియోజకవర్గపు కార్యదర్శి ఎస్.మనోహర్ రెడ్డి డిమాండ్**



**బి.కొత్తకోట,మేజర్ న్యూస్ :** పట్టణంలోని హడ్కోకాలనీ, పంజూరమ్మ గుడివీధి, బోయవీధిలలో స్థిరనివాసమున్న 160 కుటుంబాల రేషన్ కార్డులను తాకటంవారి పల్లి,జనుపువారిపల్లి చౌక దుఖాణాల పరిధి నుండి బి.కొత్తకోట పట్టణంలోని చౌక దుఖాణాలకు మార్పు చేయాలని భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ తంబళ్లపల్లె నియోజకవర్గపు కార్యదర్శి ఎస్.మనోహర్ రెడ్డి రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.శుక్రవారం ఉదయం 11 గంటలకు పట్టణంలోని రేషన్ కార్డుదారులతో కలిసి మండల తహసీల్దార్ మహమ్మద్ అజారుద్దీన్ మరియు సివిల్ సప్లైస్ డి.టి వెంకట్ రెడ్డిలకు వినతి పత్రం సమర్పించారు.ఈ సందర్భంగా యస్.మనోహర్ రెడ్డి మాట్లాడుతూ పట్టణంలో నివాసమున్న 160 కుటుంబాల రేషన్ కార్డులు గత ప్రభుత్వ హయాంలో,కార్డుదారులకు తెలియకుండా పట్టణంలోని చౌకదుఖాణాల పరిధిలో ఉన్న వాటిని తాకాటంవారి పల్లి,జనుపువారిపల్లి చౌక దుఖాణాలకు బదిలీ చేశారన్నారు. అనంతరం తహసీల్దార్ మరియు సి.యస్ డీటీలు ఇరువురూ కార్డుదారులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సరుకులను సరఫరా చేసేందుకు తగుచర్యలు తీసుకుంటామని,అలాగే కార్డులు కూడా పట్టణంలోని చౌక దుఖాణాలకు మార్పు చేసేందుకు ఉన్నతాధికారుల దృష్టికి సమస్యను తెలియజేసి తగు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో సిపిఐ పట్టణ కార్యదర్శి ఎం.అష్రఫ్అల్లీ,ఏఐటీయూసి మండల అధ్యక్షులు ఎస్.తంబయ్యశెట్టి, మరియు కార్డుదారులు కే.సరస్వతి,వరాలమ్మ,శిల్పా,లక్ష్మీ దేవమ్మ,రాజగోపాల్,సుబ్బులమ్మ,భాగ్యమ్మ,నరసమ్మ,గంగులప్ప తదితరులు పాల్గొన్నారు.





## పునాది దశలోనే ఆగిపోయిన ఆదర్శ పాఠశాల నిర్మాణ పనులు

**-పట్టించుకోని అధికారులు -గదులు లేక చెట్ల కింద చదువుకుంటున్న విద్యార్థులు**

**సంబేపల్లి, మేజర్ న్యూస్ :** గత రెండు సంవత్సరాలుగా ఆదర్శ పాఠశాల నిర్మాణ పనులు ముందుకు సాగడం లేదు పనులు దట్టించుకున్న గుత్తేదారు పిల్లర్ల వరకు పనులు చేసి ఆపేశాడు పలుమార్లు సంబంధిత ఉపాధ్యాయులు అధికారులకు తెలియజేసిన వారు పట్టించుకోవడంతో మిన్నకుండిపోయారు పాఠశాలలో 600 మంది విద్యార్థులకు పైగా చదువుకుంటున్నారు ఇక్కడ ఇంటర్ కళాశాల కూడా మంజూరు అయింది ఇంటర్ విద్యార్థులకు కావలసిన ల్యాబ్ సౌకర్యం కూడా సక్రమంగా లేదని విద్యార్థులు చెబుతున్నారు పాఠశాలలో అన్ని తరగతులకు గదులు లేకపోవడంతో కొన్ని తరగతులను ఉపాధ్యాయులు చెట్ల కింద చదివిస్తున్నారు ఈ పాఠశాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణంలో ఉంది ఉన్నత పాఠశాల ఉన్నాయి ఆదర్శ పాఠశాల విద్యార్థులకు కావలసిన గదులు మరుగుదొడ్లు కూడా లేవని ఉపాధ్యాయులు పేర్కొంటున్నారు దాంతో విద్యార్థులు చేసేదేమీ లేక చెట్ల కింద చదువుకోవాల్సిన పరిస్థితి నెలకొంది రెండో విడత నాడు నేడు కింద పాఠశాలకు రూ 60 లక్షలు నిధులు కూడా మంజూరయ్యాయని ప్రిన్సిపల్ దిలీప్ కుమార్ తెలిపారు ఆ నిధులు కూడా సంబంధిత గుత్తేదారు పనులు చేయనివ్వక పోవడంతో నిధులు తిరిగి వెనక్కి వెళ్ళిపోయాయని ప్రిన్సిపల్ చెప్పారు స్పందించి సంబంధిత గుత్తేదారు టెండర్ రద్దుచేసి నూతనంగా టెండర్లు వేసి పనులు చకచకా జరిగేలా చూడాలని ఉపాధ్యాయులు విద్యార్థులు తల్లిదండ్రులు కోరుతున్నారు

**ఉన్నతాధికారులకు నివేదించా**

పాఠశాల పనులు ముందుకు సాగడం లేదని సంబంధిత అధికారులకు తెలియజేశారు వారు పనులు చేసేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు అయినా ఇంతవరకు ముందుకు రావడం లేదు విద్యార్థుల సంఖ్య అధికంగా ఉండడంతో చాలీచాలని ప్రజలలో చదువులు చెప్పాలంటే ఇబ్బందిగా ఉంది నాడు నేడు కింద మంజూరైన రూ లక్షలు ఖర్చుచేసి ఉన్న కొన్ని గదులు పూర్తి అయ్యే అన్నారు. పనులు చేయనీయకపోవడంతో నిధులు వెనక్కి పంపాల్సి వచ్చింది నూతన ప్రభుత్వమైన దృష్టి సారించి పనులు జరిగేలా చూడాలని ఆదర్శ పాఠశాల ప్రిన్సిపల్ దిలీప్ కుమార్ పేర్కొన్నారు.

## రైతుల సమస్యలకు పరిష్కారాలను చూపేలా ప్రయత్నిస్తాం

**-పరిశోధన, విస్తరణ అంతరాలను తగ్గించే దిశగా పరిశోధనలు**




**రైల్వేకోడూరు రూరల్ మేజర్ న్యూస్:** రైతులు క్షేత్రస్థాయిలో ఎదుర్కొంటున్న సమస్యలు గుర్తించి వాటి పరిష్కారం దిశగా పనిచేయాలని అధికారులు, శాస్త్రవేత్తలు పేర్కొన్నారు. పరిశోధన, విస్తరణ అంతరాలను తొలగింపు దిశగా పరిశోధనలు చేపట్టాలని సూచించారు. నాణ్యమైన ఉత్పత్తులు విలువ ఆధారిత ఉత్పత్తుల తయారీ ద్వారా రైతుల ఆదాయం పెంచడానికి వీలు అవుతుందని అభిప్రాయ పడ్డారు. డాక్టర్ వైఎస్సార్ ఉద్యాన విశ్వవిద్యాలయం పరిధిలోని అనంతరాజుపేట ఉద్యాన కళాశాలలో శుక్రవారం రాయలసీమ జోన్ ప్రాంతీయ పరిశోధన, విస్తరణ సలహామండలి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి రాయలసీమ, నెల్లూరు జిల్లాలకు చెందిన ఉద్యాన శాస్త్రవేత్తలు, ఉద్యాన శాఖ అధికారులు, సూక్ష్మనీటి పథకం అధికారులు హాజరై రైతులతో చర్చించారు. రైతుల సమస్యలకు సలహాలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఉద్యాన విశ్వవిద్యాలయం పరిశోధన సంచాలకులు డాక్టర్ కేటీ వెంకట రమణ మాట్లాడుతూ ప్రాంతీయ పరిశోధన, విస్తరణ సలహామండలి సమావేశశాలను ప్రాంతాల వారీగా నిర్వహిస్తున్నామన్నారు. జూన్ మొదటి వారంలో రాష్ట్ర స్థాయి సదస్సు నిర్వహించి ప్రాంతీయ సదస్సుల ద్వారా వచ్చిన సమస్యలపై చర్చిస్తామన్నారు. అలాగే ఈ సమవేశాల ద్వారా పరిశోధన, విస్తరణ అంతరాలను గుర్తించి వచ్చే యేడాది చేపట్టాల్సిన పరిశోధన, విస్తరణ కార్యక్రమాల భవిష్యత్ ప్రణాళిక రూపొందిస్తామన్నారు. రైతులు క్షేత్ర స్థాయిలో ఎదుర్కొంటున్న సమస్యలు తమ దృష్టికి తీసుకొస్తే పరిష్కారం ఉన్న సమస్యలను పరిష్కరిస్తామన్నారు. పరిష్కారం లేని సమస్యల పరిష్కారానికి చేపట్టాల్సిన పరిశోధనలపై కార్యచరణ చేపడతామన్నారు. విస్తరణ సంచాలకులు డాక్టర్ బి.గోవిందరాజులు మాట్లాడుతూ రైతులు తాము ఎదుర్కొంటున్న ఉద్యాన పంటల సమస్యలను శాస్త్రవేత్తల దృష్టికి తీసుకొచ్చి పరిష్కారం పొందాలని సూచించారు. వివిధ పంటల నిపుణులు, సంబంధిత ప్రభుత్వ అధికారులు రైతుల సమస్యల పరిష్కారం కోసం పనిచేస్తున్నారన్నారు. రాయలసీమను ఉద్యాన సీమగా



రూపొందించడానికి అవసరమైన సలహాలు సూచనలు ఇవ్వాలని కోరారు. సహపరిశోధన సంచాలకులు డాక్టర్ సీ.మధుమతి మాట్లాడుతూ 5 సంవత్సరాల తర్వాత పరిశోధన, విస్తరణ సలహామండలి సమావేశాలను ప్రత్యక్ష పద్ధతిలో నిర్వహిస్తున్నామని.. రైతులు తమ సమస్యలను శాస్త్రవేత్తల దృష్టికి తీసుకురావాలని సూచించారు. గత యేడాది ప్రాంతీయ సలహామండలి సమావేశంలో వివిధ ఉద్యాన పంటలకు సంబంధించి రైతుల తమదృష్టికి తీసుకొచ్చిన సమస్యలు, వాటికి చేపట్టిన చర్యలను వివరించారు. అన్నమయ్య జిల్లా ఉద్యాన శాఖ సంచాలకులు రవిచంద్రబాబు మాట్లాడుతూ రైతుల పంట పెట్టుబడి ఖర్చులు పెరిగిపోయాయని దానికి తగ్గట్లు ఆదాయం రావడంలేదన్నారు. రైతులు పెట్టుబడి తగ్గించుకోవాలని సూచించారు. ఖర్చు పెరగడం.. తగిన గిట్టుబాటు ధర లేక నష్టపోతున్నారన్నారు. పెట్టుబడి వ్యయం తగ్గించుకొనే దిశగా శాస్త్రవేత్తలు పరిశోధనలు చేపట్టాలని సూచించారు. పంట నాణ్యత పెరిగేలా, ఎగుమతిలకు అనుకూలమైన ఉత్పత్తి వచ్చేలా చూడాలని కోరారు. నెల్లూరు జిల్లా ఉద్యాన శాఖ సంచాలకులు సుబ్బారెడ్డి తన ప్రసంగంలో నిమ్మ, మామిడి ఇతర ఉద్యాన పంటలలో వచ్చే తెగుళ్లను ప్రస్తావించారు. తిరుపతి జిల్లా ఉద్యాన శాఖ సంచాలకులు దశరథరామిరెడ్డి, సత్యసాయి జిల్లా ఉద్యాన శాఖ సంచాలకులు చంద్రశేఖర్, వైఎస్సార్ జిల్లా సంచాలకులు సుభాషిణి, చిత్తూరు జిల్లా సంచాలకులు మధుసూదన్ రెడ్డి , అనంతపురం జిల్లా సంచాలకులు ఫరోజ్ ఖాన్, నాగరాజు నంద్యాల కడప, నెల్లూరు అనంత పురం జిల్లాల ఏపి ఎంఐపీ ప్రాజెక్ట్ డైరెక్టర్లు వెంకటేశ్వర రెడ్డి, శ్రీనివాసులు, రఘునాథ రెడ్డి తదితరులు ప్రసంగించారు. కార్యక్రమంలో అనంతరాజు పేట ఉద్యాన కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ పీటీ శ్రీనివాస్, అనంతరాజు పేట ఉద్యాన పరిశోధన స్థానం అధిపతి డాక్టర్ కేఎం యువరాజు, పెట్లూరు నిమ్మ పరిశోధన స్థానం అధిపతి డాక్టర్ పి.శ్యాంసుందర్ రెడ్డి, అనంతపురం, మహానంది, పులివెందుల , గుంటూరు ఉద్యాన పరిశోధన స్థానాల అధిపతులు డాక్టర్ సుబ్రమణ్యం, డాక్టర్ కిషోర్ కుమార్, డాక్టర్ శివరామ కృష్ణ, డాక్టర్ రమణ, పెరియవరం, వనిపెంట కృషి విజ్ఞాన కేంద్రాల అధిపతులు డాక్టర్ శ్రీనివాస రెడ్డి, డాక్టర్ ఎం. బాలకృష్ణ ఉద్యాన కళాశాల అధ్యాపకులు డాక్టర్ సయ్యద్ సదరున్నీషా, డాక్టర్ రూత్, డాక్టర్ గిరిధర్, డాక్టర్ శివప్రసాద్, డాక్టర్ ముకుంద లక్ష్మి, డాక్టర్ జీ.శారద, డాక్టర్ కే.లలిత, డాక్టర్ శిరీష, డాక్టర్ దీప్తికిరణ్ తదితరులు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
శనివారం
24 మే 2025

## ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో కొత్త సీసీ రోడ్, డ్రైనేజీ పనులకు శంకుస్థాపన



**రైల్వేకోడూరు మేజర్ న్యూస్ :** రైల్వేకోడూరు పట్టణం, రంగా నాయుకులపేటలో( ఒంటేలా సిద్దయ్య కాంప్లెక్స్ వద్ద), అభివృద్ధి కార్యక్రమాలలో భాగంగా ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో రూ.20 లక్షల వ్యయంతోలి చేపట్టిన సీసీ రోడ్ అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణ పనులకు భూమి పూజ కార్యక్రమం ఘనంగా నిర్వహించ బడింది.ఈ కార్యక్రమాన్ని లిటీడీపీ పార్టీ ఇంచార్జ్ ముక్కా రూపానంద రెడ్డి , ప్రభుత్వ విప్ రైల్వే కోడూరు ఎమ్మెల్యే అరవ శ్రీధర్ కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఇంచార్జ్ ముక్కా రూపానంద రెడ్డి మాట్లాడుతూ"ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పన మా ప్రాధాన్య లక్ష్యం. సీసీ రోడ్డు మరియు అండర్ డ్రైనే జ్ వసతుల వల్ల స్థానికులకు ఎంతో మేలు చేకూరుతుంది. ఇది అభివృద్ధికి బలమైన నిదర్శనం అని పేర్కొన్నారు.ఎమ్మెల్యే అరవ శ్రీధర్ మాట్లాడుతూ "ప్రజల బాగోగుల కోసమే ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోంది. ఈ రహదారి నిర్మాణం ద్వారా ప్రజలకు మరింత మెరుగైన రవాణా సదుపాయాలు లభిస్తాయి. అలాగే అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ కారణంగా పరిసర ప్రాంతాల్లో శుభ్రత చోటు చేసుకుంటుంది.ఇది ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరిచే దిశగా చేసిన మరో కీలక అడుగు" అని తెలిపారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి తాతం శెట్టి నాగేంద్ర గారు,పలువురుఎన్డీఏ కూటమి నేతలు, స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ కార్యకర్తలు,గ్రామస్థులుపాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.





## ఊటుకూరు అంకాలమ్మ తిరునాళ్లకు యల్లటూరు విరాళం



**రాజంపేట రూరల్, మేజర్న్యూస్ :** రాజంపేట మండలం ఉటుకూరు గ్రామంలోని శ్రీ శ్రీ శ్రీ అంకాలమ్మ దేవత తిరుణాల మహెూత్సవ కార్యక్రమానికి జనసేన పార్టీ ఇన్చార్జి యల్లటూరు శ్రీనివాసరాజు 25 వేల రూపాయలు విరాళాన్ని అందజేశారు. వచ్చేనెల 6, 7, 8 వ తేదీల్లో జరగబోయే అమ్మవారి తిరుణాల మహెూత్సవ కార్యక్రమానికిఆహ్వానించేందుకు ఊటుకూరు గ్రామ ప్రజలుశుక్రవారంయల్లటూరు శ్రీనివాస రాజునుకలిశారు.ఈ సందర్భంగా ఆయనకు ఆహ్వాన పత్రికను అందజేసి తిరునాళ్లకు తప్పకుండా రావాల్సిందిగా ఊటుకూరు గ్రామప్రజలు ఆహ్వానించారు.ఇందుకు యల్లటూరి శ్రీనివాసరాజు తనవం తుగా అంకాలమ్మ దేవత తిరుణాలను ఘనంగా నిర్వహించాలని25వేలరూపాయల నగదును ఊటుకూరుగ్రామ స్తులకు అందించారు. అలాగే డిప్పు కుమార్ కూడా 5000 రూపా యలు నగదునుఅంకాలమ్మ తిరుణాలకు విరాళంగా అందజేశారు.కార్యక్రమంలోబాలిశెట్టి నారా యణ, మల్లి శెట్టి శివ నారా యణ, పెదకాల సుధాకర్,పెదకాలవెంకటసుబ్బయ్య, ఉదయ గిరివెంకటరమణకొండగారి సుబ్బు సాం బా రురాజశేఖర్ఆకుల వెంకటేష్కారుమం చిశి వయ్యఊటుకూరుగ్రామప్రజలు పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ ఆఫ్ రాయచోటి టౌన్ ఆధ్వర్యంలో అన్నదానం



**రాయచోటి ప్రతినిధి, మేజర్ న్యూస్:** లయన్స్ క్లబ్ ఆఫ్ రాయచోటి టౌన్ ఆధ్వర్యంలో శుక్రవారం నాడు రాయచోటి పట్టణవాస్తవ్యులుసోమలరాజు రాజేంద్రరాజు 4 వ వర్ధంతి సందర్భంగా వారి కుటుంబ సభ్యులఆర్థిక సహాయంతో చిత్తూరు రోడ్డులో గుడిసెలలో నివసించే పేదలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని అధ్యక్షుడు లయన్ పి.శివారెడ్డి తెలిపారు. అనంతరం దాతలు మాట్లాడుతూ ఈ రోజు సోమలరాజు రాజేంద్రరాజు 4 వ వర్ధంతి సందర్భంగామావంతుగాప్రజలకు ఉపయోగపడే సేవ చేయాలనే ఉద్దేశంతోనే చిత్తూరు రోడ్డులో గుడిసెలలో నివసించే పేదలకు అన్నదాన కార్యక్రమం నిర్వహిం చడం చాలా సంతోషంగాఉందని,అలాగేరాబోయే రోజుల లో ప్రజలకు ఉపయోగపడే మరిన్ని సేవా కార్యక్రమాలుచేయడానికిమావంతు సహాయ సహకారాలుఅందజేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో జోన్ ఛైర్మన్ లయన్ షేక్ మహమ్మద్,లయన్పవన్ కుమార్ నాయుడు, వినోద్ కుమార్ నాయక్ ,పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ హౌసింగ్ స్కీం ద్వారా అర్హులందరికీ పక్కా గృహాలు

– ఆ దిశగా కార్యాచరణ చేపడుతున్న రాష్ట్ర ప్రభుత్వం – హెుసింగ్ ఈఈ రమేష్ రెడ్డి వెల్లడి

**మదనపల్లె టౌన్,మేజర్న్యూస్ :** అన్నమయ్య జిల్లా,మదనపల్లి మండలం,మాలేపాడు పంచాయతీ నందు ఎన్టీఆర్ హౌసింగ్ స్కీం ప్రారంభోత్సవానికి సిద్ధం చేస్తున్నామని మదనపల్లి డివిజన్ హెుసింగ్ ఈఈ రమేష్ రెడ్డి స్పష్టం చేశారు.శుక్రవారం ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పాటై ఏడాది పూర్తవుతున్న సందర్భంగా జూన్ 12వ తేదీన ప్రభుత్వ ఆదేశాల మేరకు పైలెట్ ప్రాజెక్టుగా మాలేపాడు పంచాయతీని తీసుకొని గృహ నిర్మాణాలు పూర్తి చేయడం జరుగుతోందని తెలిపారు.ఇందులో భాగంగా ఈ స్కీంలో భాగంగా గతప్రభుత్వంగృహ నిర్మాణానికి అందిస్తున్న 1.80 లక్షలకు అదనంగా కూటమి ప్రభుత్వం బిసి,ఎస్సి,ఎస్టీలకు అదనపు ఆర్థిక ప్రయోజనం చేకూర్చడం జరుగుతోందని వివరించారు.ఇందులో బిసి,ఎస్సిలకు రూ.50వేలు,ఎస్టీలకు రూ.75 వేలు అందజేయడం జరుగుతోందని వివరించారు.ఇందులో భాగంగా లబ్ధిదారులకు అవగాహన కల్పించి నిర్మాణ పనులు త్వరగా పూర్తి చేసుకునేలా కృషి చేస్తున్నామన్నారు. అదేవిధంగా ప్రభుత్వ ఆదేశాల మేరకు లక్ష్యాలను సకాలంలో పూర్తి చేసేలాఅధికారులకునిర్దేశించామనిచెప్పారు. హౌసింగ్ స్కీంకు స్పెషల్ ఆఫీసరుగా చీఫ్ ఇంజనీర్ వేణుగోపాల్ ను ప్రభుత్వం నియమించిందని గుర్తు చేశారు.గత ప్రభుత్వంలో నిర్మాణ పనులు ప్రారంభించి మధ్యలో ఆగిపోయిన వారు వాటిని పూర్తి చేసుకోవడానికి 2026 వరకు ప్రభుత్వం గడువును పొడగించిందని గుర్తు చేశారు.అలాగే పనులు ప్రారంభించని లబ్ధిదారుల ఇంటి స్థలాలను ప్రభుత్వం రద్దు చేసిందన్నారు.ఇలాంటివి కొత్తగా పనులు ప్రారంభించడానికి అవకాశం లేదన్నారు.రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం కొత్త పథకంలో భాగంగా ఇంటి నివేస స్థలం ఉన్నవారు గృహ నిర్మాణానికిగాను వార్షిక ఆదాయం ఏడాదికి మూడు లక్షలలోపు ఉండాలని,కుల ధ్రువీకరణ కలిగి ఉండాలని అలాగే స్థలానికి సంబంధించిన డాక్యుమెంట్ అందజేయాలని అలాంటి వారికి ప్రభుత్వం ఒక ఇంటికి 2.5 లక్షలు ఇవ్వడం జరుగుతుం దన్నారు.అలాగే భార్యాభర్తలు ఇరువురి ఆధార్ కార్డులు,బ్యాంక్ అకౌంట్ అందజేస్తే వారికి అనుమతులు ఇవ్వడం జరుగుతుందని చెప్పారు.ఈ కార్యక్రమంలో హౌసింగ్ ఏఈలు దీన్ దయాల్ రాజు,వెంకటరెడ్డి,ఈశ్వర్ రెడ్డిలు పాల్గొన్నారు.



## మిట్స్ కళాశాల విద్యార్థులచే ఇండస్ట్రీ విజిట్

– ఆత్మిక పేపర్ మిల్స్ ప్రైవేట్ లిమిటెడ్ సందర్శన

**కురబలకోట,మేజర్న్యూస్ :** మదనపల్లె సమీపంలోని మదనపల్లె ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ (మిట్స్) కళాశాల నందు బి.టెక్ మెకానికల్ ఇంజినీరింగ్ మూడో సంవత్సరం చదువుతున్న విద్యార్థులు పరిశ్రమల సందర్శనలో భాగంగా శుక్రవారం ఆత్మిక పేపర్ మిల్స్ ప్రైవేట్ లిమిటెడ్,ములకలచెరువును సందర్శించారు.ఈ పరిశ్రమ సందర్శన విద్యార్థులకు పరిశ్రమలో జరిగే యంత్రాంగ పనితీరు, తయారీ ప్రక్రియలు,మెషిన్ల నిర్వహణ తదితర అంశాలపై ప్రాయోగిక అవగాహన కలిగించడమే లక్ష్యంగా సాగింది.ఈ సందర్భంగావిద్యార్థులుపేపర్ప్రాసెసింగ్, రీసైక్లింగ్ టెక్నాలజీ,హీట్ ఎక్స్ఛేంజర్లు, బాయిలర్ వ్యవస్థలు వంటి అంశాలపై అవగాహన పొందారు.విద్యార్థులతోపాటు మెకానికల్ విభాగానికిచెందిన ఫ్యాకల్టీ సభ్యులు పూజారి రాజేష్ పరిశ్రమసందర్శనలో పాల్గొన్నారు. పరిశ్రమ యాజమాన్యం తరఫున ఇంజినీర్లు విద్యార్థులకువివిధయంత్రాలపనితీరు,సుర క్షిత ప్రమాణాలు నిర్వహణ ప్రక్రియలను వివరించారు.



# జనసైనికులు,వీర మహిళలకు భరోసా కల్పించడమే ధ్యేయం

**– జనసేన రాయలసీమ రీజనల్ కో–ఆర్డినేటర్ దారం అనిత – పార్టీ క్రియాశీలక సభ్యత్వ కిట్ల పంపిణీ**



**మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ :** జన సైనికులకు,వీర మహిళలకు భరోసాని కల్పించడమే జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ధ్యేయమని జనసేన రాయలసీమ రీజనల్ కో–ఆర్డినేటర్ దారం అనిత పేర్కొన్నారు.శుక్రవారం పట్టణంలోని ఎ.వి.నాయుడు కాలనీలో ఆమె క్రియాశీలక సభ్యత్వం తీసుకున్న వారికి కిట్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా దారం అనిత మాట్లాడుతూ క్రియాశీలక సభ్యత్వంతో పాటుప్రమాద,జీవిత బీమా పొందవచ్చునన్నారు. క్రియాశీలక సభ్యత్వ నమోదు కార్యక్రమం రాష్ట్ర అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ఆదేశాలతో పీఏసీ చైర్మన్ నాదెండ్ల మనోహర్ పర్యవేక్షణలో జనసేన ప్రధాన కార్యదర్శి నాగబాబు అధ్యక్షతన ఈ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందన్నారు.భారతదేశంలోనే ఎటువంటి రాజకీయ పార్టీ ఈ కార్యక్రమాన్ని ఇప్పటి వరకు తలపెట్టలేదన్నారు. కార్యకర్తకు, కార్యకర్త కుటుంబానికి భరోసా కల్పించడానికే ఈ కార్యక్రమాన్ని నిర్వహిం చడం జరుగుతుందన్నారు.పవన్ కళ్యాణ్ ఆశయాల కోసం జనసేన సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు కృషి చేస్తారని ,అటువంటి కార్యకర్తకు ప్రమాదవశాత్తు జరగరానిది జరిగితే పవన్ కళ్యాణ్ రూపొందించిన ఈ క్రియాశీలక సభ్యత్వంతో పాటు ఇన్సూరెన్స్ పొందుపరచడం జరిగిందన్నారు.మొదటి సంవత్సరం సభ్యత్వం కేవలం వందల్లో మాత్రమే ఉందని,రెండో సంవత్సరం అది వేలల్లోకి చేరిందని,మూడో సంవత్సరం లక్షల్లోకి వచ్చిందని,ఈ ఏడాది పది లక్షల పైచిలుకు క్రియాశీలక సభ్యత్వ నమోదు సంకల్పంతో ముం దుకు వెళ్లడం జరిగిందనిగుర్తుచేశారు.రాబోయే స్థానిక ఎన్నికలలో జనసేన ప్రస్థానం బలంగా వుంటుందని క్రియాశీలక సభ్యులు ప్రధాన పాత్ర పోషిస్తారన్నారు.అనంతరం సభ్యత్వాలు తీసుకున్న వారికి జనసేన సభ్యత్వం కార్డు అందజేశారు.ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు దారం హరిప్రసాద్,కుప్పాల శంకర,తుపాకుల ధరణి, శ్రీనాధ్, పురుషోత్తం, అనిల్,పూలప్రసాద్,గంగరాజు సుధాకర్,రమణ, మల్లికార్జున, రెడ్డెప్ప, వెంకటేశ్,ఉడుతవాణి,నాయకులు,కార్యకర్తలుతదితరులు పాల్గొన్నారు.

# గుంజన ఏరులో ప్రొటెక్షన్ వాల్ నిర్మాణం కొరకు సయ్యద్ అహ్మద్ నిరాహారదీక్ష



**రైల్వేకోడూరు మేజర్‌న్యూస్ :** రైల్వేకోడూరు మండలంలో స్థానిక నరసరావుపేట శాంతినగర్ మధ్యలో గల గుంజన ఏరులో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో అన్నమయ్య జిల్లా అఫీషియల్ స్పోకెన్ పర్సన్ డాక్టర్ సయ్యద్ అహ్మద్ దీక్ష కార్యక్రమం చేపట్టారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 20 సంవత్సరాల నుండి రైల్వేకోడూరు ప్రజలు ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల వల్ల గుంజన ఏరు ఉధృతంగా ప్రవహిస్తూ తన దిశను మార్చుకొని స్థానిక నివాసాల పైకి గత ఎనిమిది సంవత్సరాల నుండి నిరంతరాయంగా ప్రవహిస్తోంది .ఈ ఎనిమిది సంవత్సరాలలో ఎంతోమంది తమ ఆస్తులను తమ గృహాలను కోల్పోయి ఎటు వెళ్లాలో తెలియక తమ జీవితాలు అస్తవ్యస్తమయ్యాయి. అంతేకాకుండా ఈ ప్రవాహం మరింత విజృంభిస్తూ మరిన్ని గృహాల మీదికి చేశారు దగ్గరికి రాకుండా గత ప్రభుత్వాలు ప్రొటెక్షన్ వాల్ నిర్మిస్తామని చెప్పి అమాయక ప్రజల ఓట్లు వేయించుకొని మీనమేషాలు లెక్కిస్తూ వచ్చారు.కూటమి ప్రభుత్వం కూడా ఇలాంటి వాగ్దానమే చేసి వచ్చిన ఆరు నెలల్లో సేఫ్టీ వాల్ నిర్మిస్తామని చెప్పి గత ప్రభుత్వాలు మాదిరిగానే సమయాన్ని వృధా చేస్తూ వస్తున్నారు.దీని తక్షణ కార్యచరణగా గతంలో ప్రజలకు సయ్యద్ అహ్మద్ వాగ్దానం చేసి ఉన్నారు ప్రొటెక్షన్ వాలు నిర్మించకపోతే ఆమరణ నిరాహార దీక్ష చేస్తామని ప్రెస్ నోట్ వదిలి ఉన్నారు.కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సంవత్సరం పూర్తి కావస్తున్న ఇటువంటి కార్యచరణ చేయకపోగా ప్రజలను ఇంకా మభ్యపెడుతుంటే ఆరోగ్యం బాగాలేని సయ్యద్ అహ్మద్ ప్రజల ప్రాణాలు ముఖ్య మని దీక్షకు దిగారు. మరి ఈ సందర్భంగా ప్రొటెక్షన్ వాలు నిర్మిం చనిదే ఇకనుండి లేచే ప్రసక్తే లేదని తేల్చి చెప్పేశారు అధికారులు ఏం అవస్థలు పడతారో తెలీదు వెంటనే భూమి పూజ స్టార్ట్ చేసి తక్షణమే పనులు స్టార్ట్ చేయాలని మీడియా ముఖంగా తెలియజేశారు. లేకపోతే ఈ దీక్ష ఆమరణ నిరాహారదీక్షకి కంటిన్యూ చేస్తామని హెచ్చరించారు.ఇందుకు సంఘీభావంగా రైల్వే కోడూరు ఇన్చార్జి గోశాల దేవి పూలమాల వేసి దీక్ష ప్రారంభించారు.మరియు కాంగ్రెస్ రాష్ట్ర ఎస్సీ సెల్ కన్వీనర్ నల్ల కదిరి శాంతయ్య దీక్ష కార్యక్రమాలు పూర్తిగా చేపట్టి దీక్షను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

# మదనపల్లెలో హనుమాన్ శోభాయాత్ర సూపర్ సక్సెస్

**– హాజరైన తెలుగు యువత రాష్ట్ర అధ్యక్షులు శ్రీరామ్ చినబాబు**



**మదనపల్లె టౌన్,మేజర్‌న్యూస్ :** అన్నమయ్య జిల్లా,మదనపల్లె పట్టణంలో హిందూ సంఘాలు,బీజేపీల ఆధ్వర్యంలో హనుమాన్ శోభాయాత్ర గురువారం రాత్రి అంగరంగ వైభవంగా జరిగింది.ఈ కార్యక్రమానికిహిందూబాంధవులు అధిక సంఖ్యలో పాల్గొనగా ముస్లిం సోదరులు సంఘీభావం తెలిపారు.ఈ ర్యాలీకి తెలుగు యువత రాష్ట్ర అధ్యక్షులు శ్రీరామ్ చినబాబు హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హనుమాన్ జయంతి రోజున హనుమాన్ శోభాయాత్ర నిర్వహించడం అద్భుతమన్నారు.హిందూ యువత,మహిళలుఅధిక సంఖ్యలోతరలివచ్చి జైశ్రీరామ్ అనే నినాదాల తో పట్టణ పురవీధులు మార్మోగాయన్నారు.ఈ శోభా యాత్రకు ముస్లిం సోదరులు అడుగడుగునా నీరాజనం పలకడం మతసామ రస్యానికి ప్రతీక అన్నారు. భిన్నత్వంలోఏకత్వమే,భార తీయుల గొప్పతనమని హిందూ,ముస్లింలు ఐక్యమత్యంతో ముందుకు సాగాలని ఆయన పిలుపునిచ్చారు.ఆంజనేయస్వామిఆశీస్సులతోప్రజలంతాసుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు.ఈ శోభాయాత్రలో బీజేపీజిల్లాఅధ్యక్షుడు సాయి లోకేష్, బీజేపీ నాయకులు బండి ఆనంద్, బండి బాలాజీ,జర్మన్ రాజు, నారద రెడ్డి,జనసేననాయకురాలుదారంఅనిత,బీజేపీ యువ నాయకులు శ్రీకాంత్,సాయిహితేష్,తెలుగుయువతనాయకులుమహబూబ్‌ఖాన్, మోడెం శివకుమార్‌బారీసంఖ్యలోహిందూ సోదర,సోదరీమణులు పాల్గొన్నారు.

# ఘనంగా యువ నాయకులు అమర్నాథ్‌రెడ్డి పుట్టినరోజు వేడుకలు



**కలికిరి మేజర్‌న్యూస్:** టిడిపి యువ నాయకులు పుట్టినరోజు వేడుకలు కలికిరి అమర్నాథరెడ్డి భవనంలో టిడిపి నాయకులు దినకర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.టిడిపిమండల అధ్యక్షుడు నిజాముద్దీన్ పిలుపుమేరకు టిడిపి కార్యాలయం అమర్నాథ్ రెడ్డి భవనంలో శుక్రవారం ఉదయం నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి కుమారుడు అమర్నాథ్ రెడ్డి పుట్టినరోజును పురస్కరించుకొని కేక్ కట్ చేసి ఘనంగా పుట్టినరోజు వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నల్లారి కుటుంబంలో మూడవ తరం నాయకులు గా అమర్నాథరెడ్డి నిత్యం ప్రజా సేవ చేస్తూ ప్రజల మనిషిగా రాజకీయంగా ఉన్నత స్థానాలు అధిరోహించాలని ఆశాభావం వ్యక్తం చేశారు. ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు మల్ రెడ్డి మండల ఉపాధ్యక్షులు రెడ్డి, మాజీ ఎంపీటీసీ జనార్దన్ గౌడ్, మాజీ జడ్పిటిసి మాలతి, మాజీ సర్పంచ్ అంజమ్మ, ఎస్టి నాయకులు శ్రీనివాస్ వర్మ తదితర టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# యోగ కార్యక్రమం విజయవంతం చేద్దాం..

**ఎంపీడీవో ఉపేందర్ రెడ్డి**



**తంబళ్లపల్లె మేజర్‌న్యూస్ :** తంబళ్లపల్లె మండలంలోప్రభుత్వ ఆదేశాల మేరకు యోగ పై అవగాహన విజయవంతం చేయాలని ఎంపీడీవో ఉపేందర్ రెడ్డి అధికారులకు సూచించారు.శుక్రవారం ఆయన అధికారుల సమీక్షలో మాట్లాడుతూ మండలంలోని అన్ని శాఖల అధికార యంత్రాంగం మూడు రోజుల శిక్షణా తరగతులలో పాల్గొని తదుపరి సచివాలయాల పరిధిలో యోగా పై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. వచ్చేనెల ప్రధాని నరేంద్ర మోడీతో పాటు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు లు పాల్గొనే యోగ సందర్భంగా మండలంలో సైతం రికార్డు స్థాయిలో పాల్గొని విజయవంతం చేయాలన్నారు. ఈ సమీక్షలో ఏవో థామస్ రాజా, ఏఈలు వినోద్ కుమార్, సుజాత, ఏపీఎం గంగాధర్, ఏపీవో అంజనప్ప, అధికారులు పాల్గొన్నారు.

# ఒకటో తారీకు నుండి డీలర్ల వద్దే రేషన్ పంపిణీ



**సుండుపల్లె మేజర్‌న్యూస్ :** సుండుపల్లి తాహసిల్దార్ దేవాదినం జూన్ ఒకటో తారీకు నుండి డీలర్ల వద్దే రేషన్ పంపిణీ చేయవలసి ఉంటుందని పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడంతో పాటు రేషన్ వినియోగదారులకు వసతులు కల్పించాలని తాహసిల్దార్ దైవాధీనం పేర్కొన్నారు. శుక్రవారం తాహసిల్దార్ కార్యాలయంలో డీలర్ల సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వినియోగదారులకు అసౌకర్యం కలగకుండా చూడాలన్నారు. ఒకటవ తేదీ నుండి 15వ తేదీ వరకు ప్రతి ఒక్కరికి రేషన్ సరుకులు అందేలా అందుబాటులో ఉండి ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో వీఆర్వో వీఆర్ఏలు డీలర్లు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
శనివారం
24 మే 2025

# 25వ తేదీన ఉచిత కంటి వైద్యశిబిరం

– సద్వినియోగం చేసుకోవాలని నిర్వాహకులు చిన్ని వెల్లడి



**మదనపల్లె టౌన్,మేజర్‌న్యూస్ :** ఈనెల 25వ తేదీన ఆదివారం సాయిమాత సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో చెన్నై శంకర్ నేత్రాలయ సౌజన్యంతో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు చిన్ని తెలిపారు. ఈ సందర్భంగా శుక్రవారం ఆయన మాట్లాడుతూ మదనపల్లి మరియు పరిసర ప్రాంతాలలోని ప్రజలు దృష్టి లోపాలు ఎదుర్కొంటున్న వారు,ఈ ఉచిత కంటి వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకొని,దృష్టి సమస్యలను పరిష్కారం చేసుకోవాలని కోరారు.కంటిలో శుక్లం ఉన్న వారిని గుర్తించి,వారిని చెన్నైకి శంకర్ నేత్రాలయ కి బస్సులో తీసుకువెళ్లి ఐఓల్ ఆపరేషన్లు పూర్తి చేసిన అనంతరం,తిరిగి మదనపల్లి చేర్చడం జరుగు తుందని వివరించారు.స్థానిక బెంగుళూరు రోడ్డు నందు గల జిఆర్టి ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ నందు ఈ ఉచిత కంటి పరీక్ష శిబిరం జరుగుతుందని తెలిపారు. గడచిన కొన్ని సంవత్సరాలుగా ప్రతినెల 4వ ఆదివారం నిర్వహిస్తున్న ఈ కంటి వైద్య శిబిరాల ద్వారా వందలాది మంది దృష్టి లోపాలు ఎదుర్కొంటున్న వారికి చూపును సరిచేయడం జరిగిం దని,కావున ఈ అవకాశాన్ని అవసరమైన ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అలాగే రోగులకు ఉచితంగా మందులు,కంటి అద్దాలు అందజేయడం జరుగుతుం దన్నారు.మరిన్ని వివరాలకుచిన్ని9440078976, 98491 73171 నెంబర్లను సంప్రదించాలని కోరారు.

# సిద్ధవటం తహశీల్దార్‌గా తిరుమల బాబు



**సిద్ధవటం మేజర్‌న్యూస్ :** సిద్ధవటం మండల తాసిల్దారుగా ఆకుల తిరుమల బాబు శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు.ఈయన కడప ఆర్డీవో ఆఫీసు నందు డిప్యూటీ తహశీల్దార్ గా పని చేస్తూ పదోన్నతి పై సిద్ధవటం తహశీల్దార్ గా ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు ఆయన బాధ్యతలు చేపట్టారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానని తెలిపారు.మండలంలో ఏమైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని కోరారు.

# 25న పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**ఒంటిమిట్ట, మేజర్ న్యూస్ :** ఒంటిమిట్ట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1993-94 బ్యాచ్ పదో తరగతి విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహిస్తున్నట్లు పూర్వ విద్యార్థులు తెలిపారు. ఈ ఆత్మీయ సమ్మేళనంలో విద్యాబుద్ధులునేర్పి,తమ ఉన్నతికి కృషి చేసిన ఉపాధ్యాయులనుసన్మానించడం, జరుగుతుందని అలాగే పాఠశాల అభివృద్ధికి సంబంధించిన అంశాలపై చర్చించి పాఠ శాలకు సహకారంఅందించనున్నట్లువారు తెలిపారు. సామాజిక బాధ్యతగా సేవా కార్యక్రమాలను నిర్వహించేందుకు ఈ సమావేశంలో మిత్రులందరికీ కలిసి చర్చించి నిర్ణయం తీసుకోనున్నట్లుతెలిపారు.ఇప్పటికేపూర్వ విద్యార్థులందరికీసమాచారంఅందించామని, 1993-94లో ఒంటిమిట్ట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోపదోతరగతిచదివినప్రతి విద్యార్థి ఈకార్యక్రమానికిహాజరు కావాలను కోరారు.




# మతసామరస్యంలో దేశానికే ఆదర్శంగా నిలిచిన మదనపల్లె

– హనుమాన్ శోభాయాత్రకు బ్రహ్మరథం పట్టిన ముస్లిం సోదరులు – బైక్ ర్యాలీలో పాల్గొన్న ఎమ్మెల్యే షాజహాన్ బాషా



**మదనపల్లె టౌన్,మేజర్‌న్యూస్ :** హిందూ సంఘాలు,బిజెపి ఆధ్వర్యంలో గురువారం రాత్రి మదనపల్లి పట్టణంలో నిర్వహించిన హనుమాన్ శోభాయాత్ర కన్నుల పండుగలా సాగింది.ఇందులో భాగంగా నిర్వహించిన బైక్ ర్యాలీలో ఎమ్మెల్యే షాజహాన్ బాషా పాల్గొని,ముస్లిం సోదరులు ఈ యాత్రకు బ్రహ్మరథం పట్టి మత సామరస్యానికి సరైన నిర్వచనం చెప్పారు.ఈనెల 17వ తేదీ నిర్వహించిన హనుమాన్ శోభాయాత్ర పోలీసుల అవగాహన లోపం వల్ల సజావుగా సాగలేకపోయింది.అంతేకాకుండా హిందూ సోద రులపై పోలీసులు లాఠీచార్జి చేశారు.దీనిపై ఎమ్మెల్యే షాజహాన్ బాషా హిందూ, ముస్లింలు మండిపడ్డారు.ఈ నేపథ్యంలో మరోసారి నిర్వహించే శోభాయాత్రను ముందుండి నడిపిస్తామని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. సొసైటీ కాలనీలోని రామాలయం నందు ప్రారంభమైన ఈ శోభాయాత్రఎన్టీఆర్ సర్కిల్,కదిరి రోడ్డు,టమోటో మార్కెట్ యార్డ్, చౌడేశ్వరి కళ్యాణ మండపం సర్కిల్,చౌడేశ్వరి దేవి ఆలయం,రామా రావు కాలనీ, గొల్లపల్లి సర్కిల్,ఆర్టీసీ బస్టాండ్ కూడలి,సిటిఎం రోడ్,టౌన్ బ్యాంక్ కూడలి,బెంగళూరు బస్టాండ్ మీదుగా సాగింది.ఈ ర్యాలీకి ముస్లిం సోదరులు అడుగడు నా పూలవర్షంతో స్వాగతం పలుకుతూ శీతల పానాయాలు అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే షాజహాన్ బాషా, బీజేపీ జిల్లా అధ్యక్షుడు సాయి లోకేష్ బాబులు మాట్లాడుతూ మదనపల్లిపట్టణంలో హిందూ,ముస్లింలు సోదరభావంతో కలిసిమెలిసి ఉంటారన్నారు.పండుగలను ఐకమత్యంతో నిర్వహించి మతసామరస్యానికి సరైన నిర్వచనంలా నిలుస్తున్నాం న్నారు.ఇదే స్ఫూర్తితో ముమ్ముందు అన్ని కార్యక్రమాలను కలిసికట్టుగా నిర్వహిస్తామని వారు స్పష్టం చేశారు.హనుమాన్‌శోభాయాత్రనుదిగ్విజయంగా పూర్తి చేసిన హిందూ సంఘాలకు,ఇందుకు సహ కరించిన పోలీసులకు ముస్లిం సోదరులకు కృతజ్ఞతలుతెలియ జేస్తున్నామన్నారు.ముఖ్యంగా హజ్ కమిటీ సభ్యులు పఠాన్ ఖాదర్ ఖాన్ ర్యాలీలో పాల్గొన్న హిందూ సోదరులకు శీతలపానీయాలు అందజేసి ఆదర్శంగా నిలిచారు.బిజెపి నాయకులు సాయి లోకేష్,యల్లంపల్లి ప్రశాంత్ ,బర్నేపల్లి రవికుమార్, తరికొండ వెంకట రమణారెడ్డి,భువనేశ్వరి సత్య,శ్రీకాంత్,వి.హెచ్.పి నాయకులు బండి బాలాజీ తదితరులు పాల్గొన్నారు.



# కళాజాత ద్వారా ప్రజలకు క్షయవ్యాధిపై అవగాహన

– హాజరైన అమ్మచెరువుమిట్ట ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ఫుర్ఖాన్



**మదనపల్లె టౌన్,మేజర్‌న్యూస్ :** మదనపల్లె పట్టణ అర్బన్ ప్రాంతాలైన ఈశ్వరమ్మ కాలనీ మరియు నీరుగట్టువారిపల్లి టమోటా మార్కెట్ యార్డ్ నందు ఆంధ్రప్రదేశ్ కళాజాత ప్రచార సభ్యులుచే మదనపల్లి టిబి యూనిట్ విభాగం మరియు ఆర్.ఆర్.ఎస్ స్వచంధ సంస్థ అధ్యక్షతన ప్రాథమిక ఆరోగ్య కేంద్రం బొమ్మనచెరువు మరియు పట్టణ ఆరోగ్య కేంద్రం అమ్మచెరువుమిట్ట మెడికల్ ఆఫీసర్లు డాక్టర్ ఫుర్ఖాన్ ఖాన్ ఆరోగ్య సిబ్బంది టిబి వ్యాధి మీద ప్రజలకు అవగాహన కల్పించడం జరిగింది.ఈ సందర్భంగా డాక్టర్ ఫురా?న్ ఖాన్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం త్వరలో అన్నిజిల్లాలలో వంద రోజుల టిబి క్యాంపెయిన్ ప్రవేశపెట్టడం జరుగుతుందని,ఈ కార్యక్రమంలో భాగంగా ఆరోగ్య సిబ్బంది నిర్దేశించిన జనాభా అయిన క్షయ లక్షణాలు కలవారు,బి.ఏం.ఐ 18 కన్నా తక్కువ ఉన్నవారు,షుగర్ వ్యాధి గ్రస్తులకు,స్మోకర్లకు,గత 5 సంవత్సరములలో టిబి వచ్చి నయం అయిన వారికి స్క్రీనింగ్ చేసి గళ్ళ పరీక్ష కొరకు పంపడం జరుగుతుందని,ఈ కార్యక్రమం 100 రోజుల పాటు అన్ని గ్రామాలలో,పట్టణాలలో జరుగుతుందని తెలిపారు.కళాజాత కళాకారులు ప్రజలకు టిబి వ్యాధిమీద అవగాహన కల్పిస్తూ టీబీ అనేది ఒక సంక్రమణ వ్యాధి అని ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు.ఈ కార్యక్రమంలో డాక్టర్లు ఎంపీఎచ్ఈఓ రెహమాన్,సూపర్ వైజర్లు,ఆరోగ్య కార్యకర్తలు,ఆశా కార్యకర్తలు ఆర్. ఆర్.ఎస్ స్వచంధ సంస్థ పురుషోత్తము,టిబి విభాగం సిబ్బంది ప్రభాకర్,సుశీల,వనజ కుమారి,తరుణ్,సునీత మరియు అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే జహా ఆదేశాల మేరకు చిప్పిలిలో త్రాగునీటి బోరు

– నీరు పుష్కలంగా పడడంతో ప్రజలు హర్షం – టిడిపి నాయకులు జెసిబి వేణు,చెంద్రాయుడు వెల్లడి

**మదనపల్లె రూరల్, మేజర్ న్యూస్ :** ఎమ్మెల్యే మహమ్మద్ షాజహాన్ బాషాఆదేశాలమేరకు ప్రభుత్వ నిధులతో,ప్రజల సౌకర్యార్థం చిప్పిలిలో గురువారం రాత్రి త్రాగునీటి బోరు వేశారు.ఇందులో పుష్కలంగా నీరుపడడంతో చిప్పిలి గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా స్థానిక టిడిపి నాయకులు జెసిబి వేణు,చెంద్రాయుడులు మాట్లాడుతూ ప్రజల శ్రేయస్సు కోసం ఎమ్మెల్యే షాజహాన్ బాషా నిర్విరామంగా పనిచేస్తున్నారన్నారు.గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు అధిక ప్రాధాన్యతమిస్తున్నారని,అందులో భాగంగానే చిప్పిలిలో త్రాగునీటి బోరు వేయడం జరిగిందన్నారు.ప్రజా సమస్యలపై ఎప్పటికప్పుడు స్పందిస్తూ వాటి సత్వర పరిష్కారానికి ఎమ్మెల్యే కృషిచేస్తున్నారని కొనియాడారు.నియోజకవర్గంలో మౌలిక సదుపాయాలు కల్పనకు అధిక నిధులు కేటాయిస్తున్నారన్నారు.తమ విజ్ఞప్తి మేరకు త్రాగునీటి కోసం బోరు వేయించిన ఎమ్మెల్యేకి చిప్పిలి గ్రామస్తులు తరఫున కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు.త్వరలోనే ఈ బోరుకు మోటారు అమర్చి ప్రజలకు నీటిని సరఫరా చేస్తామని వారు స్పష్టం చేశారు.ఎమ్మెల్యే సహాయ,సహకారాలతో ముమ్ముందు మరిన్ని అభివృద్ధి పనులు చేపడతామని వారు స్పష్టం చేశారు.



# రాయలసీమ మర్యాద చూపిస్తాం

- మహానాడు ఏర్పాట్లను పరిశీలించిన చమర్తి
- ప్రతి ఒక్కరికి కన్నుల పండుగగా తెలుగుదేశం పండుగ
- రాజంపేట పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు చమర్తి జగన్మోహన్‌రాజు



**రాజంపేట,మేజర్‌న్యూస్ :** ఈనెల 27, 28, 29 తేదీలలో కడపలో జరిగే తెలుగు దేశం పండగ మహానాడు ఏర్పాట్లను శుక్రవారంరాజంపేటపార్లమెంట్ టిడిపి అధ్యక్షులు చమర్తి జగన్మోహన్ రాజు పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా వచ్చే టిడిపి శ్రేణులకు ఎటువంటిఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని, మొట్ట మొదటి సారిగా ఉమ్మడికడపజిల్లాలోజరుగుతున్న ఈ మహానాడు పండుగ తో రాయలసీమ మర్యాద తో పాటు రాయలసీమ రుచులను కూడా రాష్ట్రానికి పరిచయం చేయ బో తున్నామని ఆయన తెలియజేశారు. పెద్ద ఎత్తునటిడిపిశ్రేణులు హాజరైరాయలసీమ మర్యా దను రాష్ట్రంలో వివిధప్రాంతాలనుంచివచ్చే తెలుగు తమ్ముళ్లకు రుచి చూపించాలని ఆయన సూచించారు





# మదనపల్లెలో ఘనంగా ప్రారంభమైన 19వ మహాభారత మహోత్సవం

- జయప్రదం చేయాలని మహాభారతం కమిటీ సభ్యులు వినతి - బిజెపి వెంకటేష్,రామ చంద్రనాయుడు,పురం సహదేవలు పిలుపు



**మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ :** మదనపల్లి పట్టణం కదిరి రోడ్డు స్థానిక టిప్పు సుల్తాన్ మైదానం నందు ప్రతి యేటా అనవాయితీగా నిర్వహించే మహాభారత మహోత్సవ యజ్ఞం 18 రోజులపాటు హరికథ,సాంస్కృతి కార్యక్రమాలు నిర్వహించనున్నామని మహాభారతం కమిటీ సభ్యులు బిజెపి వెంకటేష్,రామచంద్ర నాయుడు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మదనపల్లి పట్టణంలో ఈ నెల 22 నుండి జూన్ 8 వరకు మహాభారత మహోత్సవ హరికథ,నాటక కార్యక్రమాలు కొనసాగుతాయని తెలిపారు. ప్రతిరోజు హరికథ భాగవతారని పీలేరుకి చెందిన గానకోకిల నాట్య మయూరి స్వర్ణలత గానంచే పగలు హరికథ,పలు ఆధ్యాత్మిక కార్యక్రమాల ప్రసంగాలు,రాత్రి నాటక ప్రదర్శనలు ఉంటాయని తెలిపారు. ఈ ఉత్సవాలను నీరుగుట్టువారి పల్లె సిల్క్ టౌన్ మరియు మదనపల్లి ప్రజలు,మదనపల్లె శాసనసభ్యులు షాజహాన్ బాషా ప్రముఖుల సహకారంతో ఈ మహోత్సవ కార్యక్రమాన్ని తలపెట్టినట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమానికి మదనపల్లి పట్టణంతోపాటు పరిసర ప్రాంతాల నుండి పెద్ద ఎత్తున ప్రజలు తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు. మహాభారత మహోత్సవం గత 18 సంవత్సరాల నుండి నిర్వహిస్తు 19 ఏటా కూడ అందరి సహాయ,సహకారాలతో జయప్రదం చేయాలని కోరారు. ప్రతిరోజు మధ్యాహ్నం రెండు గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు స్వర్ణ లత గానంచే పగలు హరికథ మరియు శ్రీ వెంకటేశ్వర నాట్య కళా మండలిచే రాత్రి 9 నుండి ఉదయం 5 గంటల వరకు నాటకం కొనసాగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాజారత్నం,ఇడగొట్టు అశ్వర్థ,చేనేత నాయకులు పురం సహదేవ,రామాంజులు పాల్గొన్నారు.

# ఆదిత్య కళాశాలలో రెండవ అంతర్జాతీయ సదస్సు విజయవంతం






**మదనపల్లె రూరల్,మేజర్‌న్యూస్ :** పుంగనూరు రోడ్డులోని ఆదిత్య ఇంజనీరింగ్ కళాశాల మదనపల్లి రీసర్చ్ అండ్ డెవలప్మెంట్ సెల్ ఆధ్వర్యంలో రెండవ అంతర్జాతీయ సదస్సు ఘనంగా నిర్వహించబడింది. ఈ సదస్సుకు దేశ విదేశాల నుండి మొత్తం 100 పత్రాలు సమర్పించబడినవి ముఖ్యంగా దుబాయ్ ఐర్లాండ్ దేశాలతో పాటు భారత్ లోని వివిధ రాష్ట్రాల నుండి పరిశోధకులు పాల్గొన్నారు. అందులో 80 పత్రాలు ఎంపికై ఐ.ఎస్.బీ.ఎన్ నెంబరుతో కూడిన సదస్సు సమావేశ గ్రంథంలో ప్రచురితమయ్యాయి. ఈ పత్రాలు ముఖ్యంగా మిషన్ లెర్నింగ్,డీప్ లర్నింగ్,ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, క్రిప్టోగ్రఫీ,నానో టెక్నాలజీ మెటీరియల్ సైన్స్ లాంటి ఆధునిక సాంకేతిక రంగాల్లో అధ్యయనానికి సంబంధించి ఉన్నాయి. ఈ సదస్సుకు ముఖ్యఅతిథిగా హాజరైన ప్రొఫెసర్ అజయ్ కుమార్ డిపార్ట్మెంట్ ఆఫ్ మెకానికల్ ఇంజనీరింగ్ ఐఐటి తిరుపతి మాట్లాడుతూ పరిశోధనల ప్రాముఖ్యతను వివరిస్తూ అంతర్జాతీయ స్థాయిలో భారత విద్యా వ్యవస్థ ఎదుగుతుందని అభిప్రాయపడ్డారు యువ శాస్త్రవేత్తలు విద్యార్థులు ఇటువంటి సదస్సులో ద్వారా ప్రతిభను ప్రదర్శించగలు గుతారని తెలిపారు. కళాశాల డైరెక్టర్ డాక్టర్ ఎస్ రామలింగారెడ్డి గారు మాట్లాడుతూ సాంకేతిక అభివృద్ధికి పరిశోధన అవసరమని కాలనుగుణంగా ఇంజనీరింగ్ విద్యార్థులు కొత్త అభ్యాసాలపై దృష్టి పెట్టాలని సూచించారు. అనంతరం ప్రిన్సిపాల్ డాక్టర్ కే సతీష్ బాబు మాట్లాడుతూ ఈ సదస్సు విద్యార్థులకు ప్రేరణగా నిలుస్తుందని భవిష్యత్తులో మరిన్ని అంతర్జాతీయ స్థాయి పరిశోధనలు జరగాలని ఆకాంక్షించారు. కన్వీనర్ డాక్టర్ పి.గంగాధర్ రెడ్డి మాట్లాడుతూ సదస్సు విజయవంతం కావడానికిసహకరించినఅన్నిశాఖలఅధ్యాపకులు పరిశోధకులు విద్యా ర్థులకు కృతజ్ఞతలు తెలియజేశారు. భవిష్యత్తులో ఇంకా విశేష మైన సదస్సులు నిర్వహించే దిశగా ఆదిత్య ఇంజనీరింగ్ కళాశాల కృషి చేస్తుందని తెలిపారు. కోఆర్డినేటర్స్‌డాక్టర్‌టి.అమరనాథ్‌రెడ్డి, వై.అరుణ్ కుమార్‌రెడ్డి, దేవిక,విభాగాధిపతులు,అధ్యాపకులువిద్యార్థులు పాల్గొన్నారు.

# జీవన శైలిలో యోగా ఒక భాగం కావాలి



**చిట్వేలి మేజర్‌న్యూస్ :** అన్నమయ్య జిల్లా చిట్వేలి మండలం మండల పరిషత్ అభివృద్ధి అధికారి కే మోహన్ ఆధ్వర్యంలో జరుగుతున్న యోగ ఆంధ్ర శిక్షణ కార్యక్రమాలు ఉత్సాహంగా జరుగుతున్నాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శుక్రవారం జరిగిన యోగ ఆంధ్ర శిక్షణ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు, ఆశ వర్కర్లు, ఏఎన్ఎంలకు శిక్షణ ఇచ్చినట్లు తెలియజేశారు. ఈ సందర్భంగా యోగా ట్రైనర్ అయిన ఎన్సిసి అధికారి పసుపుల రాజశేఖర్ మాట్లాడుతూ యోగా సాధన ద్వారా ఏకాగ్రత ను పెంచి, అలసట ఆందోళన ఒత్తిడలను తగ్గిస్తాయని , శారీరకంగా మానసికంగా దృఢంగా ఉండి , ఆరోగ్యంగా జీవించడానికి కార్యక్రమంలో వివిధ రకాల యోగ ఆసనాలను పాల్గొన్న వారికి సాధన చేపించారు. ఈ కార్యక్రమంలో ఐసిడిసి సిడిపిఓ ఈ. నిర్మల జ్యోతి, ఎండిఓ ఆఫీస్ సీనియర్ అసిస్టెంట్ సుబ్బరాయుడు ఐసిడిఎస్ సూపర్వైజర్లు జి. సురేఖ రాణి , ఆర్ . వసుంధరమ్మ, పి.బి. విశాలాక్షి, అంగన్వాడి టీచర్లు ఆశ వర్కర్లు ఏఎన్ఎంలు సచివాలయ సిబ్బంది ఎంపీడీవో ఆఫీస్ అటెండర్ కరిముల్లా పాల్గొన్నారు.



# దొంగ పాసు పుస్తకాలు జారీ కేసులో పూజారి నాగన్న అరెస్ట్

14 రోజుల రిమాండ్ విధించిన కోర్టు



**సుండుపల్లె మేజర్‌న్యూస్ :** సుండు పల్లి మండల వ్యాప్తంగా రైతుల వద్ద నుంచి భూమికి పాసు పుస్తకాలు చేయిస్తానని చెప్పి దొంగ పాసు పుస్తకాలు జారీ చేయించిన కేసులో అరెస్ట్ చేసిన సుండు పల్లి పోలీస్‌లు. రాయచోటి కోర్టులో హాజరు పరచగా గౌరవ కోర్టు 14 రోజుల రిమాండ్ విధించినట్లు సమాచారం. సుండు పల్లి మండలం ప్రజలారా జాగ్రత్త

# నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి విస్తృత పర్యటన

**కలకడ,మేజర్‌న్యూస్ :** మాజీ ముఖ్యమంత్రి నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి కలకడ మండలంలో శుక్రవారం విస్తృతంగా పర్యటించారు. బాటవారిపల్లె పంచాయతీ గరుడప్ప గారి పల్లికి చెందిన ఇంజేటి భాస్కర కుమారుడు శివ ప్రసాద్, మాలతిలకు ఇటీవల వివాహమైన నూతన దంపతులను ఆశీర్వదించారు. కలకడ మాజీ సర్పంచ్ పై రోజా షబ్బీర్‌అహ్మద్‌తనయుడుషహబాజ్ ఆరోగ్యాన్ని అడిగి తెలుసుకుని పరామర్శిం చారు. బాలయ్య గారి పల్లి పంచాయతీకి చెందిన వైవెంకటరమణటీచరువారికుటుంబ సభ్యులతో ప్రయాణిస్తున్న కారు ప్రమా దానికి గురై అతని భార్య శారద మృతి చెందింది. ఈ సంఘటనలోగాయపడికోలుకున్న వెంకట రమణఅతనికుమార్తె కీర్తనలను పరామర్శించి ఆరోగ్యంగురించివాకబుచేసారు. కార్యక్ర మంలో మాజీ సీఎం తనయుడు నిఖిల్ కుమార్ రెడ్డి ,మాజీ ఎంపీపీ బీజేపీ నాయకుడు మధుసూదన్‌రెడ్డి,బాలయ్య గారి పల్లిపంచాయతీసర్పంచ్‌విశ్వనాథనాయుడు, శ్రీనివా సులురెడ్డి,బివిస్వామివిశ్వనాథ శెట్టి పాల్గొన్నారు.



# ఎన్నికల ప్రక్రియను పటిష్టం చేయడంలో రాజకీయ పార్టీల అభిప్రాయాలు కీలకం

జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి

**రాయచోటి ప్రతినిధి, మేజర్ న్యూస్ :** జిల్లాలో ఎన్నికల ప్రక్రియను పటిష్టం చేయడానికి రాజకీయ పార్టీల అభిప్రాయాలు, సూచనలు ఎంతో కీలకమని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి పేర్కొన్నారు. శుక్రవారం సాయంత్రం రాయచోటి కలెక్టరేట్ లోని తన చాంబర్లో అన్నమయ్య జిల్లాలో ఓటర్ల సవరణ - 2025, పోలింగ్ కేంద్రాల మార్పులు, చేర్పులు, వివిధ రకాల ఫారములు, తదితర అంశాలపై వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డిఆర్ఓ మధుసూదన రావు మాట్లాడుతూ రాజకీయ పార్టీల ప్రతినిధులతో గత



సమావేశంలో చర్చించిన వివిధ విషయాలు, సంబంధిత చర్యలు, ప్రస్తుత సమావేశానికి సంబంధించిన అంశాలపై రాజకీయ పార్టీల ప్రతినిధులకు క్లుప్తంగా వివరించారు. ఓటరు జాబితా రూపకల్పన నిరంతర ప్రక్రియ అన్నారు. 18 సంవత్సరాలు నిండిన ఓటర్లను నమోదు చేయడంలో రాజకీయ పార్టీలు కూడా భాగస్వాములు కావాలన్నారు. ఓటర్ జాబితాలో డూప్లికేట్ మరియు మరణించిన ఓట్ల తొలగింపు కూడా తమ దృష్టికి తేవాలన్నారు. అలాగే ప్రతి పార్టీ బూత్ లెవెల్ అసిస్టెంట్లను నియమించుకొని జాబితాను సమర్పించాలని కోరారు. అనంతరం జిల్లా ఎన్నికల అధికారి మరియు జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి మాట్లాడుతూ జిల్లాలో ఈ ఏడాది జనవరి 6న ప్రకటించిన 2025 ప్రత్యేక ఓటర్ల తుది సవరణ జాబితాలో మొత్తంగా 14,30,053 మంది ఓటర్లు నమోదు కావడం జరిగిందని, ఇందులో పురుషులు 7,01,703 మంది, మహిళలు 7,28,220, థర్డ్ జెండర్ 130 మంది ఉన్నారని చెప్పారు. ఆ తదుపరి ఓటరు జాబితాలో నమోదు నిమిత్తం ఇప్పటివరకు జిల్లాలో అన్ని రకాల ఫారాలలో 11493 దరఖాస్తులు అందగా, 10230 దరఖాస్తులు పరిష్కరించామని, 2517 తిరస్కరించగా 1263 దరఖాస్తులు పరిశీలించాల్సి ఉందన్నారు. వీటిని కూడా త్వరగా పరిష్కరిస్తామని పేర్కొన్నారు. ఈ క్రమంలో తుది జాబితా ప్రకటన అనంతరం నేటి వరకు 839 మంది పురుషులు, 1051 మహిళలను ఓటర్ జాబితాలో చేర్చడం వల్ల నేటి వరకు ప్రస్తుతం జిల్లాలో మొత్తంగా 14,31,943 మంది ఓటర్లు నమోదు కావడం జరిగిందని, ఇందులో పురుషులు 7,02,542మంది, మహిళలు 7,29,271 మంది ఓటర్లు ఉన్నారని చెప్పారు. జిల్లాలో 18- 19 వయసు కలిగిన యువ ఓటర్లు అంచనాగా పురుషులు 11,047, మహిళలు 8,920, థర్డ్ జెండర్ 2 మొత్తంగా 19,969 మంది ఉన్నట్లు పేర్కొన్నారు. ఓటర్ల సవరణ, బి ఎల్ వోలు, వివిధ రకాల ఫారములు, తదితర అంశాలపై ఏమైనా అభ్యంతరాలు ఉంటే తెలపవచ్చునని రాజకీయ పార్టీల ప్రతినిధులకు తెలిపారు. కొత్తగా ఏమైనా పోలింగ్ కేంద్రాల ఏర్పాటు మార్పులు కావాలి అనుకుంటే దానికి



ఎన్నికలసంఘం వారు అవకాశం ఇస్తారని కూడా వివరించారు. ఈ సందర్భంగా రాజకీయ పార్టీ ప్రతినిధులు వెలిబుచ్చిన సందేహాలను కలెక్టరు నివృత్తి చేశారు. సమావేశం అనంతరం వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు డిఆర్ఓతో కలిసి ఈవీఎంలు భద్రపరిచిన గోడౌన్ సందర్శించారు. ఈ సమావేశంలో డిఆర్ఓ మధుసూదన్ రావు, కోఆర్డినేషన్ సెక్షన్ సూపరింటెండెంట్ రెడ్డప్ప రెడ్డి, వివిధరాజకీయపార్టీలప్రతినిధులు,తదితరులు పాల్గొన్నారు

# దండు మారెమ్మ సన్నిధిలో జయచంద్రారెడ్డి



**తంబళ్లపల్లె, మేజర్‌న్యూస్ :** తంబళ్లపల్లె మండలంలోని కోసువారి పల్లె పంచాయతీ దేవర బురుజు సమీపంలోని దండు మారెమ్మ జాతర సందర్భంగా అమ్మవారికి భక్తిశ్రద్ధలతో సారె సమర్పించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు జయచంద్ర రెడ్డిని పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికి ఆయన పేరిట అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. తంబళ్లపల్లె నియోజకవర్గంలోని ప్రజలు పాడి పంటలతో సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని అమ్మవారిని కోరుకున్నట్లు తెలిపారు. తొలుత జయచంద్ర రెడ్డిని మండలంలోని టిడిపి కుటుంబ సభ్యులు ఆయనను గజమాలలతో సత్కరించి ఊరేగింపుగా ఆలయానికి స్వాగతించారు. ఈ సందర్భంగా ఆయన కార్యకర్తలతో మాట్లాడుతూ ములకలచెరువులో నేడు జరిగే మినీ మహానాడుతో పాటు కడపలో జరిగే మహానాడు కార్యక్రమాలకు తంబళ్లపల్లె టిడిపి కుటుంబ సభ్యులు జనతరంగమై తరలివచ్చి విజయవంతం చేయాలని తంబళ్లపల్లె టిడిపి ఇన్చార్జ్ దాసరిపల్లి జయచంద్రారెడ్డి పిలుపునిచ్చారు. శుక్రవారం మినీ మహానాడు పెద్ద ఎత్తున తరలి రావాలని మహానాడులో తంబళ్లపల్లె నియోజకవర్గం అభివృద్ధి ప్రణాళిక, కార్యకర్తల సంక్షేమం, భవిష్యత్తు కార్యక్రమాలపై చర్చ ఉంటుందన్నారు. తంబళ్లపల్లె లో నేడు టిడిపి నాయకుల ఉరకలేస్తున్న ఉత్సాహం చూసి రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలకు విజయ సంకేతమని ఇదేస్ఫూర్తితోప్రతికార్యకర్తప్రజాభిమానంతోవిజయ ఢంక మోగిద్దామని ధీమాగాచెప్పారు. ఆయన వెంట మండల పార్టీ అధ్యక్షుడు రెడ్డప్పరెడ్డి, సిద్దమ్మ, తరుగు శివారెడ్డి, క్లస్టర్ ఇన్చార్జ్ లు బేరి శ్రీనివాసులు, కాలా నారాయణ, గ్రామ కమిటీ అధ్యక్షుడు వెంకటరమణారెడ్డి, మధు కుమార్, సోమశేఖర్ రెడ్డి, ఆదిరెడ్డి, కృష్ణమూర్తి, నారాయణరెడ్డి, శివరాం,సోమశేఖర్,ఆనంద్,రఘునాథ్‌రెడ్డి,జయరాం రెడ్డి,పురుషోత్తం, వీరాంజనేయులు,మాజీ జెడ్పిటిసి రామచంద్ర, సుధాకర్ రెడ్డి, జగదీష్, మధు నాయుడు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# జర్నలిస్టులకు అండగా ఉంటా

చమర్తి జగన్ మోహన్ రాజు



**రాజంపేట,మేజర్ న్యూస్ :** రాజంపేటకు ఇన్చార్జిగా ప్రకటించిన సందర్భంగా చమర్తి జగన్మోహన్ రాజుకి అన్నమయ్య ప్రెస్ క్లబ్ సభ్యులు శుభాకాంక్షలు తెలిపారు. అన్నమయ్య ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో చమర్తి ని ఘనంగా సన్మానం చేసారు. పూలమాలవేసి, శాలువా కప్పి, బొకేతో సన్మానించిన అన్నమయ్య ప్రెస్ క్లబ్ జర్నలిస్టులు.జర్నలిస్టులకు చమర్తి అభయ హస్తం ఇచ్చారు. ప్రెస్ క్లబ్ నిర్మాణ బాధ్యత నాదే...అధికారులతో చర్చిస్తా - చమర్తి : నిర్మాణంలో ఉన్న ప్రెస్ క్లబ్ భవనాన్ని రాజంపేట నియోజకవర్గ తెదేపా ఇంచార్జ్ చమర్తి జగన్మోహన్ రాజు పరిశీలించారు. జర్నలిస్టులకు ఎప్పుడు అండగా ఉంటానని హామీ ఇచ్చారు. ఈకార్యక్రమంలో అన్నమయ్య ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు రఘురామ రాజు, శివ, రవి చంద్రప్రసాద్,గుంద్రాతి విజయ్ కుమార్, సుబ్బనరసింహులు,శ్రీధర్,అశోక్‌రెడ్డి, శ్రీనివాసులు,జయరాజ్,రామసుబ్బారెడ్డి, కళ్యాణ్, సురేష్ బాబు ,కార్తీక్, విజయ్ కుమార్, శివ నారాయణ,అనిల్‌కుమార్ పాల్గొన్నారు.



# చౌక దుకాణాలకు సకాలంలో సరుకులు అందించాలి

- జిల్లా పౌరసరఫరాల అధికారి రఘురాం



**లక్కిరెడ్డిపల్లి ,మేజర్‌న్యూస్ :** మండల కేంద్రంలోని పౌరసరఫరాల గోదామును శుక్రవారం అన్నమయ్య జిల్లా పౌరసరఫరాల అధికారి రఘురాం ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చౌక దుకాణాలకు నాణ్యమైన సరుకులను సకాలంలో పంపిణీ చేయాలని గోదాము ఇంచార్జ్ మల్లికార్జున బాబుకు ఆదేశించారు. గోదాములో నిలువ చేయబడిన నిత్యవసర వస్తువుల తయారి తేదీ సరుకుల ముగింపు తేదీలను క్షుణ్ణంగా పరిశీలించారు. అక్రమాలకు పాల్పడితే చర్యలు తప్పవని హెచ్చరించారు. అనంతరం గోదాము దస్త్రాలను క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ కార్యక్రమంలో గోదాము ఇంచార్జి మల్లికార్జున బాబు, డిటి శివప్రసాద్ సిబ్బంది పాల్గొన్నారు..




# విలేఖరులు కావలెను

18 సంవత్సరాలుగా వార్తా ప్రపంచంలో నికార్సైన వార్తలకు వేదికగా నిలిచిన నేటి దినపత్రిక సూర్య పత్రికలో అన్నమయ్య జిల్లాలో ఈ క్రింది మండలాలకు విలేకరులు కావలెను.

నిమ్మనపల్లి, పెద్దమండ్యాం, పీటీఎం, ములకలచెరువు, గుర్రంకొండ, వాయల్పాడు, ఓబులవారిపల్లి, రైల్వే కోడూరు క్రైమ్, మరియు రాయచోటి నియోజకవర్గం లో అన్ని మండలాలకు ఆసక్తి ఉన్న విలేకరులు కావలెను.

సంప్రదించవలసిన ఫోన్ నెంబర్

8897594213, 9515583664

# జన్మదిన వేడుకలలో పాల్గొన్న టిడిపి నాయకులు డాక్టర్ లక్ష్మీప్రసాద్ రెడ్డి



**లకిరెడ్డిపల్లె మేజర్‌న్యూస్ :** లక్కిరెడ్డిపల్లి మండలం, కుర్నూతల గ్రామంలోని శ్రీనివాస యాదవ్ మనవడి జన్మదిన వేడుకలలో రాయచోటి నియోజకవర్గం టిడిపి నాయకులు డాక్టర్ లక్ష్మీప్రసాద్ రెడ్డి శుక్రవారం పాల్గొని చిన్నారిని ఆశీర్వదించారు. అనంతరం గ్రామ ప్రజలతో మాట్లాడుతూ గ్రామంలోని సమస్యలను తెలుసుకున్నారు కార్యకర్తలతో మాట్లాడుతూ మెనీ మహానాడుకు ప్రతి కార్యకర్త పాల్గొనాలని నాయకులకు సూచనలు ఇచ్చారు మహానాడు విజయవంతం చేయాలని వార న్నారు ఈ కార్యక్రమంలో పలువురు టిడిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.